

యం. రామకోటి

"మా రాఘవుడి కొడుకివే!...."

తుళ్ళిపడి తలెత్తి చూసేను.

నిలువెత్తు మనిషి, నిండైన మనిషి. మధ్య పాపిటలో విడి, నెరసి అలలు అలలుగా చెవులమీంచి జారి వంకీలు తిరిగిన గిరజాలు. పావురాళ్ళ లాంటి గ్లాస్కో పంచ, పాలమీగడలాంటి వదులు వదులు చొక్కా తొడుక్కుని నడిచొచ్చే మంచు గుట్టలా వున్నారు కవిగారు. ముడతలు దేరినా మగ్గని శరీరం గాలిపాటుకి వూగిస లాడే పండు తమలపాకులా వయసు విసురుకి జోగుతోంది. కాకిపాదాలతో నల్ల బడిన చా దేసి కాటుక కళ్ళు, రుచులు మరిగిన సొలెరిగి పులకించి ధీమాగా వంగి వా పెదవులు, చెక్కినట్టు మొగ్గ దేరిన ముక్కు మలచిన శిల్పంలా వున్నారు.

"తమ మా...." అన్నాను తెల్లబోయి నోట మా రాక లేచి నిలబడుతూ.

"అవు ు బాబూ... నేనేరా....అలా అరుగుమీ వుండిపోయావేం....రారా.... లోపలికి ...." ఆప్యాయంగా భుజం మీద చెయే సి దగ్గరకు తీసుకుని లోపలికి తీసుకువెళే రు.

చనువూ కలిపిగోలుతనం, అభిమానం అన్నీ కలగలపి వుక్కిరిబిక్కిరి చేసేయి.

"ఏం బాబూ నాన్న జ్ఞాపకంవొచ్చేడా?" అన్నారు చమ్మగిలుతున్న నా కళ్ళవేపు చూసి,

చలిగాలికి జలదరించే మేఘంలా కరిగి పోయేను.

"అబ్బే, ఏం లేదండీ...." తడబడి సర్దుకున్నాను.

"మన రాఘవుడి కొడుకు చూసేరా?" అంటూ గదిలోకి తీసుకువెళ్తూ పరిచయం చేసేరు కవిగారు,

ఇద్దరు పంచలు జుబ్బాలూ వేసుకుని కుర్చీలమీద కూర్చున్న నలుగురు పెద్దలు.

"అల్లాగంటంటీ" అని నావేపు తిరిగి చూసేరు.

"ఏటీ! మా రాగవులు కొడుకివే.... అమ్మ పంతులూ....ఎంతోడివై పోనావూ" అని నా సూదిబూట్లవేపూ, టెరిలీను పేంటు వేపూ చూస్తూ "మీ నాన్నా నేనూ పాపయ్యగోరి బల్లో సదూకున్నాం. పాపం పోయినాడంటగా" అన్నాడు నాగన్నాయుడు చేతి బంగారం మురుగుసీల తిప్పుకుంటూ.

పెద్దబాలశిక్షతో చాలు చాలు అరగదను కున్నాడు నాగన్నాయుడు, కాని ఊళ్ళు ఊళ్ళే ఏలేస్తున్న మొనగాడు.

"అయితే ఏటీ పంతులూ! ఏటి సేస్త న్నవూ? ఉద్దోగంవా?"

"మెడిసిన్ చదువుతున్నాను. అదే డాక్టరీ."

"బేసో మరయితే యింకనేం మనూల్లో ఆస్పటాలెట్టెయ్. గ్రేమాలు అబి రుద్ది సెందాలంటే మీలాటోలంతా ముందికి రావాలి మరి....ఏటంటావ్? కొంత తేగం. సొరవా పుండాల పంతులూ...." ప్రజా ప్రతినిధుల చిలకపలుకులు పలుకుతున్నాడు నాయుడు.

"త్యాగం చెయ్యడానికి మా దగ్గరేం

ఉన్నాయి నాయుడుగారూ? తమలాంటి వారు పూసుకోవాలి గానీ, మా సొమ్ము భూవులపాలంటారు. వాటి దిదాపుల కొస్తే ముదుకు విరగ్గొడతాంవంటున్నారు" అక్కసుగా చూసేను నాయుడి వేపు.

గంటక్రితంవే పొలంగట్టుమీద కాలు పెడితే మర్యాద దక్కదని మనిషి కనబడకుండా పాలికాపులతోనే బెదిరించాడు నాగన్నాయుడు. ఏవీఁ ఎరగనట్టు మాట్లాడుతున్నాడు. నా వొళ్ళు కుతకుతలాడిపోయింది.

"ఏం సదూ సదివినావయ్యా? ఏటా మాటలూ? యింకా బూవిఁ బూవిఁ అని పాకులాడతావేం? మీ యయ్య ఏనాడో ఒగ్గేసినాడు. నీకేటి మళ్లీ యీ బుద్దులుట్టుకొస్తన్నాయి? అంతాశ కూడదురుమా," మందలిస్తున్నాడు నాయుడు.

"దానికేంలెండి. ఊరికోసం తమరేం చేసారు నాయుడుగారూ?" అన్నాను ఉండబట్టలేక.

"పిల్లకాకివి. నీకేటి తెల్సు ఉండేలు దెబ్బ? కవిగోర్నడుగు, ఊరా బూవీఁ అంటన్నావు. ఎన్నాల్లయిందయ్యా ఆటి మొకం సూసీ?" గద్దించి మీసం దువ్వి నాయుడు—

"పదిహేనేళ్ళు."

కవిగారు యిబ్బందిగా మొహం పెట్టి అటూ యిటూ చూస్తున్నారు.

"రోడ్లేయించినాం. పంచాతాపీసెట్టించినా కోరుటు కూడా ఒచ్చేస్తన్నది. బడెట్టించినాం." రేవు పెడుతున్నాడు తన ఘనతంతా నాయుడు.

"బడా! అది మా యింట్లోనే గదండీ ఎవర్నీ అడక్కుండా మాతో మాటవరసకేనా అనకుండా పెట్టేసేరూ?" అన్నాను,

"ఊరొగ్గేసిపోయాం తరవాత యింకా మీ యిల్లేటయ్యా? మీదీ మాదీ. పెజల సొమ్ము. అదేవా అల్లేటో అనబిగించేస్తన్నరనుకోకు. పిల్లోల్లు సదూకుంటన్నరు. ఎంత పున్నెం చేసుకున్నావో సరస్వితమ్మ కాలు వుంటుంది."

"గ్రాంటులు మాత్రం తమరివి" అని లోపల సణుక్కుని "అది సరేలెండి, తమరేం త్యాగం చేసేరు?"

"నాకేటుందయ్యో, పుల్లాపుడకా! ఏ సౌదో ఒగ్గేసుకున్నను. అన్నటలెట్టవయ్యా పంతులూ ఆట్టే కబుర్లాడక. పెజలు మెచ్చాలి," పొంగేస్తున్నాడు నాయుడు,

"యిల్లూ వాకిలీ భూవీఁ పుట్టా అన్నీ మీకిచ్చెయ్యాలి. మా రోడ్లు మేం వేసుకోవాలి. మా యిల్లు మేఁవే కట్టుకోవాలి. మా చదువులు మేఁవే చదువుకోవాలి. ఏ ఆదరవుందని ఆస్పత్రి పెట్టమంటారు నాయుడుగారూ?"

"మాటలు బాగా నేర్చుకున్నావే. ఎటీ సెయ్యాదల్సాలయ్యా బుల్లోడా! పెజానీకం బేసుబేసనాల...."

"ప్రజానీకంవా? వాళ్ళెవరండీ? మేం ప్రజలం కావాఁ?"

ఉడుక్కుని కళ్లెర్రజేసేడు నాయుడు.

"ఆల్లెవరో నీకెలా తెలుస్తదయ్యా! కురిసీలమీన కూతుని తిన్నదరక్క మీరా పెజలూ?" అని నావేపు చురచుర చూసి, "నీతో నాకేటి? యిదిగో కవిగోరూ!" గద్దించాడు నాయుడు.

"ఆఁ ఆఁ ఏదో కుర్రాడూ! తమరలా...." వ్యవహారం ముదురుతోందని నాయుణ్ణి సముదాయించబోయారు కవిగారు.

"నాకేటండీ అయినా సెబుతున్నా వినుకోండి. ఏటీ? పచ్చి రకతం తాగే యీ దొంగనాయాల్లకేసుంటారో" అని నా వేపు గుడ్డురిమి చూసి "దివాణం తొత్తులెనక బడతారో" అని పళ్ళు పటపటలాడించి, "పెజలకేసే మొగ్గుతారో తేల్చుకోండి. వూల్లో నాలుగురోజులపాటు వుండాలనొచ్చినోరు రేపు నటకి ఏకటర్లూ, మినిస్టరుగారూ వస్తున్నారు. సూసుకోండి సేన్సు" అని మీసం దువ్వుకుని తైనాతీలు కర్రలు జాడిస్తుంటే లేచి వెళ్లిపోయాడు నాయుడు

"చూసేవురా బాబూ వీడి ఆగడం.... ఛాన్సులు....సినిమా ఛాన్సులు అరవై ఏళ్లొచ్చేయి మరి చదువుకోక మట్టిగొట్టుకోనా?" బాధగా చూసేరు కవిగారు.

"నాయుడి కంత పలుకుబడుందా అలా బీరాలూ పలుకుతున్నాడూ?"

"ఎందుకు లేదూ? జైలు కెళ్ళేడుగా దొంగనోట్ల సందర్భంలో ఒకమారూ, ఖూనీ చేసినందుకు మరో మారూ....ఏదీ చెయ్యకపోతే ప్రజల్నెలా ఆదుకోడం మరీ?" అని కోపం పట్టలేక వెటకారంగా

## ఉపాయం

మంగలిషాపుకు ఒక ఆసామీ ఒక పిల్లవాణ్ణి వెంటబెట్టుకొచ్చి, తను క్రాపు చేయించుకున్నాడు. అయిపోయాక "ఈ కుర్రాడికి క్షవరంచెయ్యి. ఇప్పుడే వస్తాను" అనిబయటికి వెళ్ళాడు. కుర్రాడి క్షవరం అయింది. అయినా పెద్ద మనిషి రాలేదు డబ్బులివ్వడానికి, కుర్రాణ్ణి వేళ్ళ కూర్చోబెట్టి మంగలి "భయపడకు బాబూ! ఇక్కడ కూచో మీ నాన్న ఒస్తాడులే" అన్నాడు. అయిదు పైసలకు పిప్పరమెంట్లు కూడా తెప్పించబోయాడు.

"అతను మా నాన్నకాదు, రోడ్డు గోడుం బిళ్ళ ఆడుకొంటూంటే నన్ను పట్టుకుని, తలమాసిన వెధవా!" అంటూ నానా తిట్లు తిట్టి 'రా! మనిద్దరం క్షవరం చేయించుకుందాం' అన్నాడు! అని చెప్పి బిక్కమొహం పెట్టాడు కుర్రాడు.

నవ్వేరు కవిగారు.

"ఊరంతా గుప్పెట్లో వున్నట్టు మాట్లాడుతున్నాడే .... యిన్ని చేసి కూడా."

"ఇద్దరు కట్టేసుకున్నాడుగా?" చిలిపిగా చూసేరు కవిగారు.

"చూస్తూ మీలాంటివా రూరుకుంటే ఎలా?"

"ఏం చెయ్యగలం? దుర్మార్గానికి తీవ్రత చాల ఎక్కువ. చూస్తూ బుగ్గయిపోక యింకా ముగ్గిముగ్గి వడిలిపోతున్నాను" కళ్ళు తుడుచుకున్నాడు కవిగారు.

"పది కాలాలబాటు మీరు పచ్చగా ఉండాలి. తెలుగుభాష తేనెలు చిందాలి. మీరు మళ్లీ మళ్లీ గొంతెత్తి పాడాలి" అన్నాను ఒళ్లు మరిచి కవిగారి కళ్లొత్తుకోడం చూడలేక.

"ఇంకానా...పిట్టకూత పడిపోయిందిరా బాబూ! కాకిమూకలు చెలరేగి చుట్టుముడితే దాని గొంతుక వినబడదు."

"అంటే?"

"అనగా అనగా...." కండువాతో నుదుటిమీద చెమట ఒత్తుకుంటూ మొదలుపెట్టేరు కవిగారు.

"కథ చెబుతున్నారా?"

"నా నోట మరేంవొస్తాయి? అనగా అనగా రెండువేల ఏళ్ళనాటి మాట. కృష్ణాతీరంలో కొన్నాళ్ళు సాతవాహనుడనే ఎవడో రాజు తెలుగువాళ్ళమీద హయాం చెలాయించాడు. రాచరికం చేస్తానంటే,"

"సాతవాహనుడు తెలుగువాడుకాదా?"

"కాదు, మహారాష్ట్రంనుండో మధ్యదేశంనుండో దిగుమతయ్యేడు. రాచరికం చేస్తానంటే కొడవలి నాగలి పట్టిన కాపులు కళ్లెర్రజేసేరు."

"ఏం? ఎవడో ఒక రాజుండాలిగా?"

"అప్పటికే రాచరికం అంటే మొహం మొత్తింది తెలుగువాళ్ళకి. అశోకుడి రవాత మౌర్యసామ్రాజ్యం ప్రతిష్ఠ పడియింది. ఈలోగా తెలుగుదేశంలో ద్ధం వాడవాడలా అల్లుకుపోయింది. గువాళ్ళు స్వతంత్రులై ప్రజాతంత్రంగా జీవిస్తున్నారు."

"అవేఁవిఁటీ?"

"బౌద్ధం ప్రచారంలోకి తెచ్చిన ప్రజాస్వామ్యం....వాటిని నేలమట్టం చెయ్యాని అటు మౌర్యులు యిటు సాతవాహనుడూ కూడా ముచ్చెరువుల నీళ్లు త్రాగేరు. విప్లవం రగుల్కొంది"



"విప్లవంవా? నాయకుడెవరూ?"

"కాణభూతి. ఉద్ధండ పండితుడు. త్త్వవేత్త, ప్రజాస్వామ్యం మంటలిసిపోతోందని గుండె మండి, సమస్తం రబోసి కోయలు, గదబలు, నాగులు చులు రకరకాల కొండజాతులతో తులు కలిపి, కాపుల్ని ఆకట్టుకుని రాచకంమీద కత్తి ఝళిపించాడు. సాతవాహడు జంకేడు."

"దోసోహంవన్నాడా?"

"అలా అంటాడా! చదరంగపు ఎత్తు సేడు. సంభాషనలు దండిగా ఎరపించి కవుల్నీ పండితుల్నీ పిలిపించి న లోపంవేఁవేఁనా ఉంటే చూపించి సరిద్దమని వినయంగా ప్రార్థించాడు. ఆ భల్లో గుణాఢ్యుడికి అవమానం జరిది."

"గుణాఢ్యుడెవరూ?"

"మంచి పండితుడు. కవి. సాతవాహడి తెలుగు మంత్రి."

"మరో మంత్రుండేవాడా?"

"మంత్రులకేం కొదవా. దేశంలో రిద్రం మంత్రులే కనబడుతున్నారు. ర్వవర్మని మరో మంత్రుడుండేవాడు. జుతో దిగుమతైనవాడు."

"గుణాఢ్యుడికేం జరిగింది?"

"కవులూ పండితులూ చేరి దేశక్షేమం ఆలోచిస్తున్నారని సరదా పడి కొన్ని సూచనలు చేసేడు గుణాఢ్యుడు. గ్రామాలలో స్వయంపాలన వుంటే అలజడులు తగ్గుతాయన్నాడు. శర్వవర్మ కనుసైగ చెయ్యగానే కవులు కందిరీగల తుట్టలా చెలరేగి గుణాఢ్యుణ్ని పొడి చేశారు. గుడిపూడి జంగాల భాగోతంవని మొహం మీద వెకిలినవ్వులు నవ్వారు. అవమానం భరించలేక మూగనోంవు పట్టి అడవులు పట్టేశాడు గుణాఢ్యుడు. తెలుగు దేశానికి మంచి జరిగింది. కథానిక సాహిత్య పరంగా ఒక రూపం దిద్దుకుంది."

"గుణాఢ్యుడికీ తెలుగుకథకీ సంబంధ వేఁవిఁటండీ?"

"చెబుతాను విను మరీ. తిరిగి తిరిగి తెలివితప్పి పడిపోయేడు గుణాఢ్యుడు. తెలివొచ్చేసరికి కాణభూతి తొడమీద తల పెట్టుకున్నాడు. మేరువంత మనిషి కాణభూతి మొహంలో వర్చస్సుకి అడవంతా గుప్పుమని పోతోంది, చీకట్లు పరారైపోతున్నాయి. కన్నెత్తి చూడలేకపోయాడు గుణాఢ్యుడు. కౌగలించుకున్నాడు కాణభూతి. పండూ పాలూ యిచ్చి మళ్లీ మనిషిని చేశాడు. కొండా కోనా తిప్పాడు. గుళ్ళూ గుడిసెలూ చూపించాడు. రాచరికం కన్నెర్ర జేస్తే మాడి మసైపోయిన మృగాల్లాంటి మనుషుల్ని చూసి కుమిలిపోయాడు గుణాఢ్యుడు. కాణభూతివేపు చూశాడు."

"కాణభూతేఁవన్నాడు?"

"లోకంలో దుఃఖం ఒక్కటే నిజం గుణాఢ్యా: దీనిమీద అందరూ కత్తి కట్టలేరు. అధర్మంమీద అందరూ యుద్ధం చెయ్యలేరు. మనుషుఖు కళ్ళు తెరిస్తే చాలు. చీకటి పటాపంచలైపోతుంది. చీకటే దుఃఖం గుణాఢ్యా! కత్తిలాంటిది నీ కలం. సుత్తిలాంటిది నీ పలుకు. ఈ దిక్కుమాలిన బక్కబడుగుల దుఃఖాన్నే

యితివృత్తం చేసుకో. కన్నీటితో కలం నింపు. వీళ్ళ సుఖసంతోషాల సాధనే ప్రయోజనం పెట్టుకో. కథలు రాయి. అన్నాడు కాణభూతి.''

''గుణాఢ్యుడేం చేశాడు?'' అన్నాను ఆతృతగా.

''రాజుమీదా మనుషులమీదా అలిగిన గుణాఢ్యుడు నాగర భాషలు మరిచిపోయి పైశాచంలో పండితుడైపోయాడు. అడవులన్నీ తిరిగి చూసి నిజాల్ని మనుషుల బ్రతుకుల్ని మననం చేసుకుని దుఃఖం పొంగి పొరలి భోరున ఏడ్చాడు. లక్ష గొంతుకలు పెట్టుకుని ఆయన కలం నిజాన్ని ఎలుగెత్తి చాటింది. తెగరాసి పారేశాడు. తన రక్తంలో కలం ముంచి మరీ రాశాడు.''

''మరేవయ్యాయా కథలూ?''

''అదే చెబుతున్నాను విసూ. నిజం చూస్తే పండితులు కళ్ళు తెరుస్తారేమో అని భ్రమపడి అమాయకంగా కొన్ని కథలు పరిశీలించమని కోటలోకి పంపించాడు గుణాఢ్యుడు మానవులమీద యింకా మమకారం చావక పిశాచాల భాష! మనిషి రక్తం: ఛీఛీ అని రాజు ఛీదరించుకున్నాడు. చుట్టూ చేరిన భట్టులంతా ఛీఛీ అంటే ఛీఛీ అనేశారు. యథారాజా తథా అన్నారు. తెల్లారేసరికల్లా ఛీఛీ కథలని వాడవాడలా దప్పేయించేడు శర్వవర్మ. మరోమారు తల కొట్టేసినట్టయిపోయింది గుణాఢ్యుడికి.''

''కాణభూతేమన్నాడూ?''

''పుట్టుగుడ్డూ బ్రహ్మచెవుడుగాళ్ళూ వాళ్ళేం చూస్తారని ఎలా వింటారని పంపేవయ్యా వెర్రిబాగులవాడా! నీకింకా వాళ్ళ మీద మమకారం చావలేదని విసుక్కుని అభిమానంగానే మందలించి మరో పని మీద వెళ్ళిపోయాడు. కాణభూతి కూడా అసహ్యించుకున్నాడని దురభిప్రాయంలో పడిపోయాడు గుణాఢ్యుడు.''




''ఆఁ అవుతే ఏవైంది?''

''ఏఁవవుతుందీ కథలన్నీ మంటగలి ...యి.'' అన్నారు కవిగారు ఉస్సురంటూ ...ఖహం తుడుచుకుంటూ.

''అసలేం జరిగింది? ఎలా మంటగలి ...యి?''

''ఆ కథ కాణభూతి చెప్పాడు విను.''

* * *

కొండాకోనా ఎర్రబడ్డాయి. ఆకాశం ...గ తగిలి కందిపోయింది. భగ్గుభగ్గుమని ...ంటలు కక్కుతూ రక్తం చిమ్ముతూ ...ష్ణ విరగబడి పరవళ్ళు తొక్కి హోరు ...హోరుమని గగ్గోలు పెట్టింది.

''ఆ మాటలేవిటండోయ్ వ్యాఘ్రం ...రూ! అడివి అంటుకోలేదు కదా!'! అంది ...రతకొండ దాటుతూ పక్కనున్న పెద్ద ...లితో.

''అవును సుమా! నే చూడేలేదూ! ...రపద ఏఁవిటో చూదాం,'' అంటూ ...క్క బారలో చెంగుమని దూకి అడివిలో ...కింది పులి.

హోమగుండంలా చితిపేర్చి కట్టలు ...లూ భూర్జపత్రాలు పడేస్తున్నాడు గుణాఢ్యుడు. చుట్టూ చేరి జంతువులన్నీ చలి కాచుకుంటున్నాయి. కొంగలు కునుకుతున్నాయి. నక్కలు బెక్కుతున్నాయి. మొసళ్ళు కన్నీళ్ళు కారుస్తున్నాయి. నేల మీద జారగిలబడి సింహం, శరభం మత్తుగా ఆవలిస్తున్నాయి.

చిటారు కొమ్మలెక్కి కోతులు కిచకిచలాడుతున్నాయి

''అయ్యోఅయ్యో! నిక్షేపంలాంటికథలా అగ్గిపాలయి పోతుంటే....'' ఒగరుస్తూ లబో దిబోమని నెత్తి నోరూ కొట్టుకుంది అప్పుడే రంగంలోకి దూకిన పులి.

''వ్యాఘ్రంగారా! దయచేయండి దయచేయండి'' సింహం కొంచెం జరిగి చోటు చేసింది.

''తమరుండి కూడా యింత ఘోరం జరిగిపోతుంటే చూస్తూ....'' అంటూ అంగలార్చింది పులి.

''ఏం చెయ్యమంటారు? మన పెద్దరికాలకి కూడా పెద్దకాలం వొచ్చేసింది. ఎవరి ధోరణి వారిది. మత్సరం వ్యాఘ్రం గారూ....దగుల్బాజీల జిత్తులలో మాడి మసైపోతున్నారు గుణాఢ్యులు. మన

మాటలు వినిపించుకోడం లేదాయన, రాజు మెచ్చలేదనీ, భత్రాజులు మేం లేదని వుడుక్కుని అహూతై పోతున్న దమాయకుడు.'' అని పంజా విప్పి తన చెలగాటా లాడుతున్న యీగల్ని తరుము కుంది సింహం.

"అక్షర జ్ఞానం లేని రాజూ, జీవ కారుణ్యంవేనా లేని ఆకసాయివాళ్లూటంగి ప్రజలూ? మనం లేంవూ?....వాళ్ళు చే నంత మాత్రాన సదస్సవుతుందా?

మనం పెళతాంవా? యీ వెర్రిబాగుం హయ్యో!...." ఒగర్చుకుంటూ దాం బత్తెం కోసం దాచి తెచ్చుకున్న మని కండరం తీసి చప్పరించింది పులి.

"ఛీ ఛీ....ఆ రాజూ ఆ దర్బారూ... వాళ్ళూ మనుషులేనా అని. యీ మధ్య వూళ్ళో శవాలేన్నో పీక్కు తిన్నాన. ఒక్కదాంట్లో కుడా పిడికెడంత పిడికెడు మాంసం దొరకలేదు కదా! రాచరికంలో మనుషులెలా వున్నారో చూడండి. అంతా కపటం....బూటకం....నాటకం.... నవ్వు తూనే మీ రక్త మాంసాలు జుర్రేస్తారు." దగ్గొచ్చి మాట్లాడిలేక పోయింది నక్క.

"ఉండండి కరకట శాస్త్రిగారూ!మీరేం చూసేరు చెప్పడానికి....హమ్మో! వాళ్ళు నిలువెల్లా విషంవే, కాటేస్తే మనం కాం మసై పోవాలి కాని వాళ్ళ నొట్ట వెంట్రు కేనా రాలదు.అంత విష పురుగులు!'' బుస్సు బుస్సుమంటూ ఆయాసపడుతూ చుట్టలు తిరిగి తిరిగ్గామటం వేసుకుంటోంది కాలనాగు.

"ఒహోహో! శేషాచార్లుగారా?ఎన్నా కెన్నాళ్ళకి! బాగున్నారా? మళ్ళీ ఏంవేనా రాస్తున్నారా?'' అని పలకరించింది సింహం.

పరిక్షితుడి సర్పయాగంలో పడి పోయిన పావుల తుట్లలాగ కట్టలు కట్టలు కథలు బుస్సు బుస్సుమని కస్సు కస్సుమని మంటల్లోపడి అహూతి అయిపోతున్నాయి.

సెగలు రేగి పొగలు లేచి సుళ్లు తిరిగి ప్రళయకాల కారుమేఘాలలా అడవంతా కమ్ముకుని ఆవరించేస్తున్నాయి. కెరటా లలా వుబుకుతూ నిమిషానికో రూపం క్షణానికో రేఖా దిద్దుకుని రకరకాల ఆకా రాలలో పొగలు విజృంభిస్తున్నాయి.

"చూడు చూడు...." అంది ముదు కుతో పొడుస్తూ పులి.

"అబ్బ .... ఏంవిటయ్యా నీ గోలా?''డొక్కలో నెప్పి కి గిలగిల్లాడి పోయింది. తెల్ల ఎలుగుబంటి.

"సీడలు....సీడల పొగ మేడలు'' మత్తుగా ఆవలించింది సింహం.

"వాడలలో మేడలు.... మేడలలో జాడలు....'' పాడుకుంటోంది నక్క.

"అవి మనుషుల జాడల్లా వున్నాయి ర్రోయ్!....''ఎలుగుబంటీ, శరభం ఒక్క మారే అన్నాయి:

మంచుని దొలుచుకొచ్చినట్టుంది ఎలుగు బంటి. మంటల వెలుగులో మిసమిస లాడుతూ పసిడి పొలుసులు విదిలించు కుంటూ పచ్చగా పసుపు రాసుకున్నట్టు శరభం ధీమాగా వళ్ళు విరుచుకుంటోంది. చింతాకులంత కళ్ళు, తప్పడ ముక్కు, ముద్ద మొహం విపరీతంవైన ఆకారం.

"ధూమ్రమూషలు.... ధూమకేతులు.... కొమ్ముల్లా నిక్కబొడిచిన చెవులు, చీపురు కట్టల్లాంటి కనుబొమలు, తుప్పలాంటి జుత్తు గాంగ్రు గాంగ్రు మంటూ గొంతు కలూ....బాబోయ్ బాబోయ్ పొగలో వాళ్ళెవరో....ఎంత భయంకరంగా వున్నారో''' జడుసుకుని కళ్ళు మూసుకు న్నాయి తక్కువ జాతి జంతువులు.

"ఏంవిట్రా పిరికి సన్నాసులూ! గొంతు కలు వినే హడలి చస్తున్నారు. వేషాలు చూసి వణికిపోతున్నారు.... వాళ్ళెవరో కాదర్రా.ప్రమథగణాలు. అంటే భూతాలు'' అంది సింహం మత్తుగా మోరసాచి.

"భూతాలా! బాబోయ్! ఆ దిన మొలలూ, నోట్లో అగ్గిరవ్వలూ, ఆ చిందులూ, తైతక్కలూ.... హాహాహా! బాగుంది బాగుంది'' అన్నారు పులి పండి తులు పంజా నాకుతూ.

"వాళ్ళ రాజు ఈశ్వరుడు మరి, వాడు దిగంబరుడు! తైనాతీలు ఎలా వుంటా రర్రా మరి? అవి గెంతులా.... అక్కరభ శరభ అనీ వాళ్ళ లయ'' వ్యాఖ్యానించింది గుడ్లగూబ కొమ్మ మీద కూర్చుని గుడ్లు మిటకరిస్తూ.

"ఆ కిచకిచలూ కీసర బాసలూ, కేకలు బూతులు, హవ్వ....'' చెవులు మూసు కుంది గుడ్డికొంగ తుళ్ళిపడి మేలుకొని.

"అది వాళ్ళ వూపిరి, వాళ్ళ భాష! దమ్ములుంటే వాళ్ళతోబాటు గొంతుక కల పండి. లేదా నోర్మూసుకుని పడుండండి'' అంది దుమ్ములగొండె పళ్ళికలించి నవ్వో ఏడుపో తెలీకుండా హహహా అంది.

గుండెలు గడగడలాడిపోయి బిక్క చచ్చిపోయి బితుకూ బితుకూ మంటూ చూసేయి చిన్న చిన్న జంతువులు.

"వాడెవడండోయ్ పొగలోంచి మరా హడు పొడుచు కొస్తున్నాడు! చేతుల్లో కొడవలీ గంటివెన్నూ, అవేంవిటో....?'' అన్నారు పులిపండితులు కంకణం సవ రించుకుంటూ.

"వాడా! అబ్బో సాహిత్య చక్రవర్తి. ఆ రెండూ శంఖ చక్రాలు. అవే ఆయన గారి గుర్తు. మరేం లేవు....'' ఎలుగు బంటి భాంగ్రుమంది.

"ఏం రాశాడాయన?". పులిగారు కళ్లు చికిలించేరు.

"దిబ్బాదిరుగుండం....బళ్ళకొద్దీబస్తాం కొద్దీ....కథలు కథలు రాసి రాసి అలసి పోయి తన నెవరూ గుర్తించరేం అని వుండుండి అందరి మీదా చిరాకు పడి పోతుంటారు'' అంది ఎలుగుగొడ్డు.

"అంత కష్టపడి పోయారా.... అలా

వీముకోర్కెదావికి?"

"ఏమిటండీ వ్యాఘ్రంగారూ! మీరు మరీనూ. కష్టపడలేదూ? ఒకటా రెండా.. కథలు కథలు. జిబ్బి నత్తువో పాపం" ఎలుగుబంటి పామభూతి పలికింది.

"అయ్యో పాపం అలాగా రామరామ" అని చెవులు రిక్కించి "ఉష్! పుండ త్రా మీ గోలా మీరూనూ. శేషు వారి గారూ చూడండి చూడండీ. మన్పుల మాటువ మార్చ్యబింబంలా అయనెందుండీ అన్ని వంకలు తిరిగిపోతున్నారూ?" అంది పులి.

"వారా హ్రీ హ్రీ" అంది అప్పుడే వచ్చిన వందిపీఠేమవు తడిసిన కన్నులతో అభిషేకిస్తూ.

"హ్రీ హ్రీయా!" నోరు వెళ్లబెట్టింది పులి సింహతలాటాన్ని తడుముకుంటూ.

"అః అః.... బీజాక్షర సంభూతుడు. దీర్ఘ యావగేయకవి, శబ్దవిరించి, పుని తటా జాటంలో శశిరేఖ. పరమేష్టి చెవి వందువ తళుక్కుమనే జూక." అవే శంలో గానం చేస్తూంది నందిని.

"ఏమిటయ్యా ఆ వెర్రిబాగుల పర వశం? చేతిలో ఆకుండేమిటి?" అంది నక్క హిహిహి అని అని నవ్వుతూ

"ఏ ఆవలు గుణం చూపించుకున్నావు కరకటశాస్త్రీ అది మధుభాండం."

"ఓవ్! కల్లుకుండా అలా చెప్పరాదూ శుక్రుడంతటి వాడన్నమాట. శుక్రుడి పీకవంటారులే" అని నవ్వింది పులి సహజ మాత్సర్యంతో నందిని వేపు కొర కొర చూస్తూ,

"చూడండి వ్యాఘ్రంగారూ! వారో మమవి! కవుల వ్యక్తిగత జీవితాలూ, వ్యక్తుల బ్రతుకులూ వారి వారి సొంతం. మనకెందుకండీ. తమకి కల్లుకుండే కన బడిందా?" అంది నందిని సౌమ్యంగా.

"ఏమిటేమండీ సాహిత్య నందినిగారూ కాపీ పలుగురిలో నిలబడితే ఏమైనా అంటాం" అని గర్జించి "అయ్యో అయ్యో: మీ మహాకవిగారు ఎలుగుగొడ్డు వెనకాలే జీలుగు చెట్టెక్కి పోతున్నా రెందుకూ?" నవ్వుకుంది పులి.

"ఆ కల్లు మరీ తీపి" దొంగ దగ్గు దగ్గింది నక్క

గుండె గతుక్కుమని ఎగిరెగిరిచూసింది శరభం పసిడి పొలుసులు విదిలించు కుంటూ.

"వీడి తస్సాదియ్యా.... యింకా మత్తు వదల్లెదులా వుంది, కొంప మునిగిందే.... మళ్ళీ ఎలుగుబంటి వెనక బడ్డాడు" అని నేలమీద తోక తాడించి "భట్టూ బయలు దేరూ కుండలు జాగ్రత్త సుమా" అని పక్కనున్న లోలుబొమ్మ లాడించే రుద్రా క్షపిల్లిని లేవగొట్టింది శరభం.

చెంగు చెంగుమని గెంతుకుంటూ ఒక్క దూకు దూకి ఎగిరి హ్రీ హ్రీని పట్టుకుంది రుద్రాక్షపిల్లి,

"ఎవరూ!" అని కళ్లు విప్పి "కూచిర్ల పూడి భాగవతులా?! ఏం మహానుభావా యిలా వేంచేశారు?" అన్నారు హ్రీ హ్రీ కవి.

మారు పలకకుండా కుండ మీద కుండ అందించింది పిల్లి, మత్తులో కైపెక్కి మతిపోయి చెట్టుమీంచి దబ్బున పడి పోయేరు హ్రీ హ్రీకవి.

"మాంచి పసందుగా వుందయ్యా వుందయ్యా భట్టూ ఎక్కడ సంపాదిం చావోకాని అమ్మా అమ్మా ఏమి రుచి! మార్జాలభట్టూ అబ్బా:....ఏం సారా తెచ్చే వయ్యా భట్టూ! నీ ఋణం తీర్చుకొలే నయ్యా! నీకేం కావాలి చెప్పు" అంటూ ముద్ద ముద్దగా తడబడి సొమ్మసిలి రుద్రాక్షపిల్లి భుజం మీద వాలిపోయేరు.

"ఔరా: కవీ! ఎంత పని చేసేవు? " అని తెల్లబోయింది చెట్టెక్కిపోయిన ఎలు గ్గొడ్డు.

* * *

"కాణభూతి తమాషాగా చెప్పేడు. మరి తరవాత కథ?" అన్నాను కవిగారి మొహంలోకి చూస్తూ.

"ఏంవుంది?....ఎలుగ్గొడ్డూ శరభంపూ కలబడ్డాయి. ఆ గందరగోళంలో దుమ్ము రేగి అక్కడ చేరిన జంతుజాలమంతా చెల్లాచెదురైపోయి కోటలోకి పరుగు లెత్తేయి. కథలతోపాటు గుణాఢ్యుడు కూడా మంటల్లోపడి భస్మమై పోయేడు. తిరిగొచ్చిన కాణభూతి యీ ఘోరం చూసి గుండె పగిలి చిందులు తొక్కేడు. ఆ అదును చూసి అనుచరుల్లూ శిష్యులూ చెలరేగి ఊళ్ళు తగలెట్టి, అడ్డు వచ్చిన వాళ్ళల్లా నరికి పారేసి అల్లకల్లోలం చేసి పారేసేరు" అన్నారు కవిగారు ఎటో మందమరుపుగా చూస్తూ,

"సాతవాహనుడు పూరుకున్నాడా

## తొందర లేదు

ఒకడికి ఉరిశిక్ష పడింది. జైలు అధికారి ఏర్పాట్లన్నీ పూర్తిచేసి అతనికి సమీ పంగా వెళ్ళి 'ఇదుగో నీ ఆఖరు ఘడియలివి నీకేదే నా కోర్కె ఉంటేచెప్పు. ఏదేనా తినాలనుకుంటే చెప్పు తెచ్చిపెడతాం'అన్నాడు లేనిదయ అలవాటు చేసుకుంటూ.

శిక్షార్హుడు తొణక్కుండా నాకుమామిడి పండు తినాలని ఉంది' అన్నాడు. "మామిడి పళ్ళా? ఇప్పుడు దొరకవే! ఇంకా ఆర్నెల్లు పోతేగాని సీజన్ రాదు" అన్నాడు అధికారి.

"ఫరవా లేదు. నాకు తొందర్లేదు. ఆర్నెల్లూ ఆగుతాను" అన్నాడు ముద్దాయి,

మరి?''

"ఊరుకుంటాడా? సమయం కో: చూస్తున్నాడు. దొరికిందే తడవు పందుల్ని వేటాడించినట్టు చంపించేసేడ ఆస్థాన కవులు పద్యాలూ, పాటలూ రా:న్నారు. అడవిలో ముక్కుపచ్చలార వాళ్ళు మూడు కాలాలు బ్రతకవలసి వాళ్ళు కుర్రాళ్లు, యువకులు, తా తా అ: పిట్టలు రాలిపోయినట్టు రాలిపోయేరు రక్తం మడుగులు కట్టిందిరా తెలుగు నేః మీద బాబూ'' కళ్ళొత్తుకున్నారు కవిగారు.

"కాపు వీరులేం చేసేరు మరి?''

"అసలు విషయం బోధపడక యీ హింసాకాండకి కాణభూతే కారకుడని దుర్మార్గులు తరిమి తరిమి వెంట తరిమి మరీ కొట్టేరు. గుణాఢ్యుడు ఆహుతయి పోయేడు. కారణభూతి బలై పోయేడు,''

"ఏం?'' అన్నాను బోధ పడక,

"రాజులు మత్తులు. ప్రజలా మూర్ఖులు పండితులా మత్సర గ్రస్థులు, ఎవరు వింటారు వాళ్ళ మంచి మాటని? వాళ్ళలో వాళ్ళే దహించుక పోయేరు! అధర్మం మీద తిరగబడేవాళ్ళు కాణభూతులేరా బాబూ: వాళ్ళ అనుచరులున్నారే కసాయి వాళ్ళు....ఏ మానవకల్యాణం కోసం కారణభూతులు జీవితాలే త్యాగం చేస్తారో ఆ మనుషుల మీదే యుద్ధం చేసి కత్తి తిప్పుతారు వాళ్ళ అనుచరులు, నిజాయితీ లోపిస్తే విప్లవం. బందిపోటు దొంగ తనంగా, ఖూనీలుగా దిగజారి పోతుందరా బాబూ! చరిత్రలో కాణభూతులందరూ యిలాగే చావు దెబ్బలు తినేశారు'' కవిగారు బరువుగా వూపిరి పీల్చేరు. "ఇంత బాధ కడుపులో వుంచుకుని. కలం పట్టరేం, గొంతుకెత్తరేం?'' అన్నాను కవిగారి చేతులు పట్టుకుని.

వీధి గుమ్మంలోకి మొహం చిట్లించి చూసేరు కవిగారు. దివాణం దవాలా బంట్రోతు కవిగారికి వంగి దణ్ణం పెట్టి,

"దివాంజీగోరు! మాపుటేల తవుఁరి దర్శనం చేసుకుంటారంటా! యిదిచ్చేపి రమ్మన్నారు మా ప్రెబో'' అని. చేతిలో వుత్తరం పెట్టి వెళ్ళిపోయేడు.

"చూసేవురా బాబూ దివాను కబురం పేరూ'' అని కసరు చింపి ఉత్తరం చదువుకుని కాయితం నలిపి పారేసి "ఓవా ణంలో రేపు సదస్సుజరుగుతుందట....'' జరిపించాలట'' అని వెక్కిరింతగా నవ్వుతూ "ఈ యింటిమీద తణఖా తీర్చేస్తారట. సంభావనకూడా బాగానే ముడుతుందట'!అని అసహ్యించుకుని "లేకపోతే?'' అని ఆయాసపడుతున్నారు కవిగారు,

"లేకపోతే....'' అన్నాను కంగారు పడి.

"ఊళ్లో నీళ్ళు పుట్టవుట. మర్యాదగానే చెబుతున్నారులే....హుఁ'' నిస్పృహగా నిట్టూర్చేరు కవిగారు.

"నాయుడూ దివాణం....అంతా మీ మీద పట్టించేరేవిఁటండి?'' అన్నా నర్థం కాక.

"మన మీద అభిమానం కాదురాబాబూ వాళ్ళ కక్షలకీ కావేషాలకీ, ఎలక్షన్‌లకి, పలుకుబడికీ మనం బాకాలం రా బాబూ.... వంద్రాజుల్లా పొగిడి వాళ్ళ వెనుక భజన్లు చేసి మహాత్ముల్ని చేసెయ్యాలి. ఆ బలం కలానికే వుంది. సాహిత్యం అంటే వాళ్ళ ప్రచారానికి ఒక అంగం. కోతికి సంపట్లో జీడిపప్పు కావాలి. అది లాగ డానికి పిల్లి కాలు కావాలి: మనవేఁపిల్లులం. గోడమీద పిల్లులం. ఎటు వేపు గెంతుతాఁవో! అది వాళ్ళ బాధ, వాళ్ళ పాతిన రాట్లకి కట్టుబడిపోయి ఆ గాడిలోనే తిరిగే గానుగెద్దులం'' కవిగారి చాతీ పొంగుతోంది.

"ఇంతకీ తమరూ కాణభూతివేపా? కోటలో పాగా వేస్తారా?'' అన్నాను కళ్లప్పగించి కవిగారు మొహంలోకి చూస్తూ,

"ఇంకెక్కడి కాణభూతిరా.... తను ఫీజు చేసిన శిష్యుల వాలకాలూ ఘన కార్యాలూ చూసి గుండాగి ఎప్పుడో గుటుక్కుమన్నాడు. కసాయి ముఠాలంతా కాణభూతులై పోయి జీవకారుణ్యం జీవ కారుణ్యం అంటూ వీధినబడి బాకాలూత్తూ ఆ ముసుగులో శాంతి కోసఁవే పీకలు తెగ నరుకుతున్నారు. అందరూ కాణభూతులే! ఎవడు మనిషి?'.

"అంటే ఎటువేపు మెగ్గాలంటారూ?'' అన్నాను అనుమానంగా.

"మనిషి వేపు.... మానవత వేపు.... అంటే మనుష్య ధర్మం వేపు....కొరడా పట్టుకుని ఎవడేనా ఖడేరావు కబడ్దార్.... నే చెప్పినట్టే ఆలోచించంటే' నా తరం కాదు. ఊరుకోలేను. ఏకు మేకై ఎదురు తిరుగుతాను, అంటే దోపిడీ మూకల్ని సమర్ధిస్తా ననుకోకు. జీవం తొణికి ప్రాణం వదిలి మనపిచ్చే జీవాల్లా మనుషులంటే. నేను మనుషుల మనిషిన్రా బాబూ. పిశాచాలతైనా తీనికాను. తుంటరి మూకల తొత్తును కాను'' అని నా భుజాలు గుంజా ...ంచి

"అధికారాన్ని చూసి ఒణికిపోయి పళ్ళికలించదు నా పాళీ, కాకి గోలకి పిచేలూ కొట్టదూ! ఖండపరశువురా నా కలం .... అబద్ధాల్నిబట్టి బయలు చేసి జులాయి తనాన్ని చండాడుతుంది'' ఆయాసపడుతున్నారు కవిగారు,

"అవుతే....మీ నిర్ణయం?'' అన్నా నసహాయకంగా,

'ఆకు మాటున అణగి మణగీ హాలాహలం ముంచి అమ్ముల్లొదుల్తాను! మేక వన్నెపులుల గుండెల్లో నిద్ర పోతాను. ఆకతాయి మూకలకి సింహ స్వప్నంలా నిలబడతాను. నన్ను రాట్లకి కట్టేస్తారేం? నేనాహుతై పోతాననుకున్నావా?''

"ఏం?''

"గాలిని పిడికిట్లో పెట్టేసుకుందావఁనే? ఎంత పొగరూ! ఎంత సాహసం?.... యీశ్వరు డొక్కడే నిశాశ్వరవాదిరా బాబూ! కవి ఒక్కడే నిరంకుశుడు. నేను నిరంకుశుడ్ని రా....'' యింతై అంతై అల్లంతై ఎదిగిపోతున్నారు కవిగారు!

నేరిపార చూడలేక తెల్లబోయేను. •